# పోలియో రహిత సమాజానికి కృషి



ప్రజాపక్షం/నకిరేకల్ : పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ విప్పు

స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో సందర్భంగా చిన్నారుల పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.పట్టణంలోని రామాలయం దగ్గర ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. నకిరేకల్ లయన్స్ క్లబ్, సెంటినీయల్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ సెంటర్ లో పోలియో చుక్కలు వేశారు.ఈకార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, ఒగోడు పీహెచ్ సీ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 29 జూన్ , 2026 | పేజీలు : 4





# ఎస్ఎల్‌బిసి,డిండి పూర్తి చేస్తా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నల్లగొండ ప్రజలకు అండగా ఉంటా

పేదలకు ఇళ్లు ఇస్తే ప్రతిపక్షాలకు కడుపుమంట : మూసీ ప్రక్షాళన ఆపేవారిని ప్రజలే నిలదీస్తారు

బిఆర్ఎస్ దోపిడీ పాలనకు ప్రజలే చరమగీతం పాడారు

2028-2034లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే

తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం


వివరాలు మెయిన్‌లో






# సిఎం సభకు పోటెత్తిన జనం



నల్లగొండలో జనసంద్రంగా మారిన బహిరంగ సభా ప్రాంగణం

ఉర్రూతలూగించిన నల్లగొండ గద్దర్, ఏపూరి సోమన్న పాటలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లా పర్యటన సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.సభ ప్రారంభానికి గంటల ముందుగానే వివిధ మండలాలు,గ్రామాల నుంచి ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకోవడంతో ఎన్‌జీ కళాశాల మైదానం జనసంద్రంగా మారింది.ముఖ్యమంత్రి రాకకు ముందే సభా ప్రాంగణం కిక్కిరిసిపోగా, పరిసర ప్రాంతాలు కూడా ప్రజలతో నిండిపోయాయి.మహిళలు,యువత,రైతులు,కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు హాజరయ్యారు. సభా ప్రాంగణం వైపు వెళ్లే రహదారులన్నీ జనంతో కిక్కిరిసిపోయి పండుగ వాతావరణాన్ని తలపించాయి.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేస్తూ నల్లగొండ గద్దర్ ఆలపించిన పాటలు సభకు వచ్చిన వారిలో ఉత్సాహాన్ని నింపాయి. అదేవిధంగా జానపద గాయకుడు ఏపూరి సోమన్న బృందం ప్రదర్శించిన గీతాలు,నృత్యాలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పాటలకు అనుగుణంగా యువత, కార్యకర్తలు నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.సీఎం సభ నేపథ్యంలో నల్లగొండ పట్టణం మొత్తం రాజకీయ వేడిని సంతరించుకుంది. జిల్లా నలుమూలల నుంచి వాహనాలు, బస్సులు, ద్విచక్ర వాహనాలపై పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో ప్రధాన రహదారులు రద్దీగా మారాయి. ఎక్కడ చూసినా కాంగ్రెస్ జెండాలు, నాయకుల ఫ్లెక్సీలు,నినాదాలతో సభా ప్రాంతం కళకళలాడింది. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వినేందుకు ప్రజలు ఆసక్తిగా ఎదురుచూశారు. సభా ప్రాంగణం నిండిపోవడంతో పలువురు బయట నుంచే కార్యక్రమాన్ని వీక్షించారు.భారీ జనసమీకరణతో నల్లగొండలో జరిగిన ఈ బహిరంగ సభ జిల్లా రాజకీయ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచేలా సాగింది.







## పర్యావరణ పరిరక్షణకు కృషి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సుధాకర్ పివిసి ఎండి మీలా మహదేవ్ అన్నారు. ఆదివారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సూర్యాపేట పట్టణంలోని మణి దంత వైద్యశాల విద్యానగర్ నుండి పోస్టాఫీసు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి తోట కిరణ్, సభ్యులు దేవరశెట్టి నాగరాజు, దారం శ్రీనివాస్, నెల్లుట్ల వెంకట్, తల్లాడ రామచంద్రయ్య, సోమా సురేష్, సురేందర్ పాల్గొన్నారు.

## ప్రతి ఆడబిడ్డ ఇంటికీ పిల్లుట్ల రఘు సారె



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ప్రతి పేదింటి ఆడబిడ్డ కళ్యాణానికి తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని హుజూర్‌నగర్ బిఆర్ఎస్ నాయకుడు పిల్లుట్ల రఘు అన్నారు. మండల పరిధిలోని కీతవారిగూడెంలో ఆదివారం నూతన వధువరులను మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు అమరగాని లక్ష్మణ్‌గౌడ్, గౌతమి ల వివాహనికి రఘు అన్న చేయూత ద్వారా పట్టుపంచె, కండువా, పట్టుచీరె, మెట్టెలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కీతవారిగూడెం సర్పంచ్ బొల్లిపల్లి రామనాధన్, నియోజకవర్గ నాయకులు పొలంపల్లి ఆనంద్‌బాబు, మండవ నాగేశ్వరరావు, అమరగాని బక్కయ్య, నర్సింగ్ రవి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవేణుగోపాల స్వామి మాస కల్యాణం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** గోపాలాయపల్లి శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వార్ల మాస కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి కల్యాణం కనులపండువగా సాగింది. ఈ కార్యక్రమానికి ఆలయ కార్యనిర్వహణాధికారి రుద్ర వెంకటేశం, తాజా మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి,భక్తులు,గ్రామ ప్రముఖులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.



# నిధులు మంజూరు చేయాలని మంత్రి ఉత్తమ్‌కు వినతి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఆదివారం వినతిపత్రం అందజేశారు. మార్కెట్ కమిటి కార్యదర్శి ఎం.డి. ఫసియొద్దీన్, అరిడ్నిక్ గ్రూప్ సిఈఓ రాపోలు రాజేష్ రెడ్డితో కలిసి ఆయన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రైతులు, వ్యాపారులు, హమాలీలు, మార్కెట్‌కు వచ్చే ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధిపై చర్చించారు. ఇదివరకే మంజూరైన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు. వ్యవసాయ మార్కెట్‌ను మరింత ఆదర్శ మార్కెట్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ సహకారం అందించాలని కోరారు.

# మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి హౌస్ అరెస్ట్



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను నార్కట్‌పల్లిలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు,420 హామీలు అమలు చేయలేక,ప్రజల్లో వ్యతిరేకతను ఎదుర్కొనే ధైర్యం లేక కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష నాయకులను గృహ నిర్బంధం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతును నొక్కాలని చూడటం కాంగ్రెస్ నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే బీఆర్ఎస్ గొంతుకలను అడ్డుకోవడం ద్వారా ప్రజల గొంతును అణచివేయలేరని, హౌస్ అరెస్టులు,అక్రమ నిర్బంధాలతో ప్రభుత్వ వైఫల్యాలను దాచలేరని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను మానుకొని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,కక్షసాధింపు రాజకీయాలను విరమించి ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అక్షర ఫౌండేషన్ ముందుంటుంది



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రతిభ ఉన్న నిరుపేద విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడంలో అక్షర ఫౌండేషన్ ముందు ఉంటుందని ఎస్‌కెఆర్ కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ సంకినేని కృష్ణారావు ప్రశంసించారు. నూతనకల్ మండలం, లింగంపల్లి గ్రామానికి చెందిన మరిపల్లి ఉమ పరుగు పందెంలో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం, అంతర్జాతీయ స్థాయిలో 15వ ర్యాంక్ సాధించిన సందర్భంగా అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంకినేని కృష్ణారావు సహకారంతో ఆదివారం సంస్థ కార్యాలయంలో రూ.20వేల చెక్కు అందజేసి మాట్లాడారు. ఉమను ప్రత్యేకంగా అభినందిస్తూ భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మాతృభూమికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతనకల్‌కు చెందిన, మట్టిలో మాణిక్యమైన ఉమ ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులు హనుమంతరావును అభినందించారు. త్వరలో సూర్యాపేట, తుంగతుర్తి నియోజక వర్గాలకు వైకుంఠధామ వాహనాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, అధ్యక్షులు ఉప్పు నాగయ్య, రిటైర్డ్ పిడి హనుమంతరావు, సొల్లేటి ఉపేంద్రాచారి, ఎలగందుల సుభాష్ చంద్రబోస్, పాల్వాయి వెంకన్న, జటంగి ముత్తయ్య పాల్గొన్నారు.

## చల్లా గంగయ్యను పరామర్శించిన బొల్లం మల్లయ్యయాదవ్



**ప్రజాపక్షం/మునగాల:** బిఆర్ఎస్ నాయకుడు చల్లా గంగయ్య త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాలను కొనసాగించాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన చల్లా గంగయ్య ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో చికిత్స పూర్తి చేసుకుని ఇంటికి వచ్చిన ఆయనను పరామర్శించారు. అనంతరం యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వేనేపల్లి రమేష్‌బాబు, వీరయ్య, మొలుగూరినాగరాజు, డాక్టర్ పూర్ణశంకర్, పవన్‌నాయక్ పాల్గొన్నారు.



## ఆధ్యాత్మికత సంస్కృతికి దేవాలయాలు మూలాధారం

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆధ్యాత్మికత సంస్కృతికి దేవాలయాలు మూలాధారమని, దేవాలయాలు సమాజంలో ఐక్యత, సత్సంకల్పం, సేవా భవాని పెంపొందించే పవిత్ర కేంద్రాలు అని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో, పట్టణ పరిధిలోని పలు దేవాలయాలలో నిర్వహించిన ప్రత్యేక ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఆయా ఆలయాలకు చేరుకున్న శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డికి దేవాలయాల ధర్మకర్తలు, అర్చకులు మరియు వేద పండితులు మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. గర్భాలయాల్లో వెలిసిన దేవీదేవతలను ఎమ్మెల్యే దర్శించుకుని, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, శేషవస్త్రంతో సత్కరించి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణాల్లో జరిగిన శోభాయాత్రలు, హోమ పూజల్లో ఆయన పాల్గొని నియోజకవర్గ ప్రజలకు ఆధ్యాత్మిక శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారం వస్తేనే పేదల బతుకులు బాగు



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** రాజ్యాధికారమే అన్ని సమస్యలకు పరిష్కారమని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన సూచనను దృష్టిలో పెట్టుకొని పీడిత ప్రజల నాయకుడు తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఏర్పాటైన రాజ్యాధికార పార్టీ రాజ్యాధికారం కోసం పోరాడుతుందని రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భువనగిరి సభకు బ్రహ్మాండమైన ప్రతిస్పందన ఉందని ఎక్కడికక్కడ ప్రజలు తమంతటా తాము కదలి వచ్చే పరిస్థితి కనపడుతుందని అన్నారు. 75 ఏళ్ల గుడ్డి పాలన అగ్రకుల దోపిడిని అర్థం చేసుకొని మనం భువనగిరి సభను మన ఇంటి సభగా భావించి విస్తృతంగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటి చైర్మన్ బందారపు నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఓదేల్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ, కార్యదర్శి ప్రవీణ్ రాజు, బత్తిని మీనా పాల్గొన్నారు.

## సిఎం సభ ముట్టడికి యత్నం- అరెస్ట్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ముఖ్యమంత్రి నల్లగొండ జిల్లా పర్యటనను అడ్డుకోవడానికి ప్రయత్నించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవితోపాటు పలువురిని పోలీసులు దౌర్జన్యంగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాలలకు జరుగుతున్న తీరని అన్యాయాన్ని నిరసిస్తూ ముఖ్యమంత్రి సభను ముట్టడించేందుకు వెళ్తున్న తరుణంలో ఈ అక్రమ అరెస్టులు చోటుచేసుకున్నాయి. పోలీసుల చర్యపై మాల సామాజిక వర్గాల శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. అరెస్ట్ అయిన వారిలో డాక్టర్ జాడి రాజు, మాల మహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బొప్పని నగేష్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముల్లంగిరి కాంతయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ రాజు, రాష్ట్ర కమిటీ మెంబర్ చిలుకూరి అభినవ్, కొదమగుండ్ల నాగరాజు, సూర్యపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు వనపట్ల శోభ, నాగేందర్, లక్ష్మయ్య ఉన్నారు.



# పోలియో రహిత సమాజం నిర్మిద్దాం





**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేయించి పోలియోరహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మాతా శిశు విభాగంలో వారు పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా, జిల్లా వ్యాక్సినేషన్ అధికారి డాక్టర్ కోటిరత్నం, జిల్లా గణాంక అధికారి బాసిత్, డాక్టర్ వాసవి, మేనేజర్ నవకాంత్, లతీఫ్, ఉపేందర్ పాల్గొన్నారు

**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** మండల పరిధిలోని రేవూరి గ్రామంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ఐదేళ్లలోపు చిన్నాలందరికి పోలియో చుక్కలను సర్పంచ్ జూనేబోయిన గురవయ్య ప్రారంభించారు. ఉప సర్పంచ్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ పాడి బండ్ల రుక్మిణి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డిపల్లి శ్రీను, జి.గోవింద్, వార్డు సభ్యులు, పెద్దలు, ఎఎన్‌ఎం శైలజ, ఆశ వర్కర్లు ఎల్ ఉమా, కందుకూరి నర్సమ్మ, కొల్లు శోభరాణి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ఐదేళ్లలోపు చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం నేరేడుచర్ల పట్టణంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్యాధికారిణ డాక్టర్ పున్నా నాగిని తో కలిసి ప్రారంభించారు. వైస్ చైర్మన్ సందీప్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ప్రజాప్రతినిధులు, సిహెచ్‌వో సల్వాది శ్రీనివాస్, వైద్య సిబ్బంది, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పోలియో రహిత సమాజ నిర్మాణంలో తల్లిదండ్రుల బాధ్యత తప్పని సరిగా ఉండాలని హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస గౌడ్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రిలో వైద్య ఆరోగ్య శాఖ ఉప వైద్యాధికారి మాదవ్‌కుమార్, ఆసుపత్రుల సమన్వయ అధికారి వెంకటేశ్వర్లులతో కలిసి పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, మున్సిపల్ కమిషన్



సతీష్‌కుమార్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ పద్మ, రూట్ సూపర్‌వైజర్లు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి, శ్రీనివాస్, శ్రీ ప్రియ, ఆశ్రప్, చందన్, వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నడిగూడెం:** ఆదివారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ఉర్దు పాఠశాలలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వున్న మనిషా, ఎలుగూరి నాగరాజు, బాణాల సతీష్, కాసాని శైలజ, గుండు మహేంద్రప్రసాద్, షేక్ నాజీయ, రియాజ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేనేపల్లి శైలజ రమేష్‌బాబు, ఎఎన్‌ఎం భానుమతి, ఆశా కార్యకర్త లింగమ్మ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** 43వ వార్డులో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఆదివారం వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలియో బూత్‌ను స్థానిక కౌన్సిలర్ షబానా అయూబ్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్‌ఎం శోభారాణి, అంగన్‌వాడీ టీచర్ షాహిన్, ఆర్పీ దీపిక, మున్సిపల్ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌విటి, 10వ వార్డు కౌన్సిలర్ మాధవిసత్యంలతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కులు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణకిషోర్, ప్రజ్ఞసాగర్, పంతులాల్, వెంకన్న, కౌన్సిలర్ సాయి చంద్రగౌడ్, జగదీష్, గోపి, శ్రీను పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గుండాల;** నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో అవసరమని గుండాల మండల వైద్యాధికారి డా. ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఆదివారం మండల కేంద్రంలోని చౌరస్తాలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పిహెచ్‌సి వైద్యురాలు డా. ఉషారాణి, సిహెచ్‌వో సుగుణాబాయి, హెల్త్ సూపర్‌వైజర్ రాణి, ఫార్మసిస్ట్ ఆఫీసర్ లక్ష్మ య్య, హెల్త్ అసిస్టెంట్ రవి, వాసవి క్లబ్ మెంబర్లు



మారం వెంకటేశ్వర్లు, నగేష్, స్వప్న, రమాదేవి, అంజన్‌కుమార్, వార్డు సభ్యులు నరేష్, కర్ణాకర్, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** దేశాన్ని పోలియో రహితంగా కొనసాగించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో బాగంగా కోదాడ పట్టణ పరిధిలోని గాంధీ నగర్‌లో 34వ వార్డులో ఆదివారం ప్రత్యేక పల్స్ పోలియో కార్యక్రమాన్ని కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేనికుసుమ వెంకటరత్నంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్ర



మంలో మాతంగి జయమ్మ, కాంపాటి ముత్యాల రాణి, కలకొండ సైదమ్మ, కుడుముల పద్మ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అనంతగిరి:** పోలియో రహిత సమాజాన్ని ప్రతి ఒక్కరూ నిర్మూలించేందుకు చిన్నారుల తల్లిదండ్రులు సహకరించాలని సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించి



మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం మంగా, కొల్లు సుబ్బారావు, నందిగామ సుజాతపాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నందికొండ:**నందికొండ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.11వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వర్ణ మానస చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.తొలి రోజే అర్హులైన చిన్నారుల్లో 95 శాతం మందికి పోలియో చుక్కలు వేయడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.మొదటి రోజు చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులకు సోమవారం, మంగళవారం ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు.

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండల పరిధిలో 96 పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని సుచరిత అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేందర్ం పరిధిలో 18 బూతులలోని 5సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు ఆమె తెలిపారు.

**ప్రజాపక్షం/మర్రిగూడ :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ముమ్మరంగా ప్రారంభమైంది. సర్పంచులు, అంగన్‌వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బస్టాండ్ సెంటర్‌లో మండల వైద్యాధికారి డాక్టర్ శాలిని,సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్‌తో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.మండల వ్యాప్తంగా 39 పల్స్ పోలియో కేంద్రాలు, ఒక మొబైల్ యూనిట్ ఏర్పాటు చేసినట్లు డాక్టర్ శాలిని తెలిపారు.

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పోలియో రహిత సమాజ నిర్మాణంలో తల్లిదండ్రుల బాధ్యత తప్పని సరిగా ఉండాలని హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రిలో వైద్య ఆరోగ్య శాఖ ఉప వైద్యాధికారి మాదవ్‌కుమార్, ఆసుపత్రుల సమన్వయ అధికారి



వెంకటేశ్వర్లు లతో కలిసి పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 32 కేంద్రాల ద్వారా సంచార జాతుల ఇటుక బట్టీల వద్ద, నిర్మాణ పనుల వద్ద ఉన్న పిల్లలకు మొబైల్ టీం ద్వారా పిల్లలకు పోలియో చుక్కలు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, మున్సిపల్ కమిషన్ సతీష్‌కుమార్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ పద్మ, రూట్ సూపర్‌వైజర్లు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి, శ్రీనివాస్, శ్రీ ప్రియ, ఆశ్రప్, చందన్, వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హాలియా:** 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలను వేసే కార్యక్రమాన్ని 9వ వార్డులో కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు ప్రారంభించారు. ఐదేళ్లలోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కౌన్సిలర్ ముత్యాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్‌ఎం కళా , అంగన్వాడి టీచర్ నర్మద పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** పోలియో దినోత్సవం సందర్భంగా పట్టణంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వడ్డెగోని రామలింగం,జిల్లా మహేష్, నాయకులు రాధారపు విజయలక్ష్మి,మందగిరి,బషీర్,బోడ శంకర్‌పాల్గొన్నారు.



# శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారిపైనేనా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పి. మధు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమ ఇసుక రవాణా, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వ్యాపారం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం వంటి కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండల ప్రజలు తమకు జరిగిన ఇబ్బందులపై పోలీసు స్టేషన్‌కు వచ్చి నిర్భయంగా తమకు చెప్పవచ్చన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# పల్స్‌పోలియో చుక్కలు వేయించాలి



**ప్రజాపక్షం/చింతలపాలెం :** అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని చింతలపాలెం గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ వినయ్, ఏఎన్ఎం నాగ కళ్యాణితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** తల్లిదండ్రులు తమ చిన్నారులకు పోలియో చుక్కలను విధిగా వేయించాలని పలువురు ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు అన్నారు. ఆదివారం మండలంలోని లింగాల గ్రామంలో డాక్టర్ రవీందర్, సర్పంచ్ గార్లపాటి స్వర్ణ, గాజుమల్కాపురంలో డాక్టర్ మామిడి కవిత, సర్పంచ్ నాతాల వెంకట్‌రెడ్డి, పెన్‌పహాడ్‌లో సర్పంచ్ ఒగ్గు రవి, ఏఎన్ఎం గీత, చెట్ల ముకుందాపురంలో గ్రామ సర్పంచ్ పొనుగోటి నరేందర్‌లు చిన్నారులకు పోలియో చుక్కలను వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రేమ్‌కుమార్, ఏఎన్ఎం నసీమా, ఆశా వర్కర్లు సుజాత, కనకమ్మ, రమణ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమాన్ని జిల్లా వైద్యాదికారి డాక్టర్ పెండెం వెంకటరమణ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్, సిహెచ్‌ఓ బిచ్చునాయక్, హెల్త్ సూపర్‌వైజర్లు లలిత, కె. వీరయ్య, ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/హాలియా:** రోడ్డు ప్రమాదంలో మిర్యాలగూడకు చెందిన నల్ల సుధీర్ (46) దుర్మరణం చెందినట్లు హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ తెలిపారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఎస్ఐ తెలిపిన ప్రకారం మిర్యాలగూడ కు చెందిన నల్ల సుధీర్ ఆదివారం వివాహ ఆహ్వాన పత్రికలు పంపిణీకి మోటార్ సైకిల్ పై మిర్యాలగూడ నుండి హాలియా కు బయలుదేరారు. ఈ క్రమంలో అలీ నగర్ ఫ్లైఓవర్ ప్రాంతంలో రోడ్డు వెంట ఉన్న డివైడర్ కు తగిలి కిందపడి ఉన్న విషయాన్ని గుర్తుతెలియని వ్యక్తి మృతుడి మొబైల్ ఫోన్ నుండి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి సమాచారం అందించాడు. వెంటనే కుటుంబ సభ్యులు ప్రమాదం జన్మిస్తాలానికి చేరుకొని గాయపడి ఉన్న సుదీర్ఘ ట్రాలీ ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం నల్గొండకు తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే సుదీర్ మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు నల్ల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ ఈ ప్రభావం మృతుడు తనకు తానే ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడ లేక ఏదైనా గుర్తుతెలియని వాహనం ఢీకొని ప్రమాదానికి గురై మృతి చెందాడా అనే విషయాన్ని వివిధ కోణాల ద్వారా సీసీ కెమెరాల దృశ్యాలు పరిశీలించి సాంకేతిక ఆధారాలు సేకరించి ప్రమాదం జరిగిన విధానాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తామని ఎస్సై చెప్పారు.

# నల్లగొండ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం



**ప్రజాపక్షం/తిప్పర్తి :** మండలంలో ఆదివారం నిర్వహించిన హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ నల్లగొండ జిల్లా జనరల్ బాడీ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా ఎం.నర్సింహారావు,ప్రధాన కార్యదర్శిగా ఎం.డి అక్బర్, కోశాధికారిగా ఎం.డి బాబర్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ ఎల్.వి రావు, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అబ్జర్వర్ డాక్టర్ జియావుద్దీన్,వైస్ ప్రెసిడెంట్ సీహెచ్ ఫ్రాంక్లిన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి ఎం.డి ఇమామ్ కరీం హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ హ్యాండ్‌బాల్ ఫడరేషన్,ఏషియన్ హ్యాండ్ బాల్ ఫడరేషన్ గుర్తింపు పొందిన వ్యవస్థ ద్వారానే హ్యాండ్‌బాల్‌కు అంతర్జాతీయ ప్రామాణికత ఉంటుందని, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా,తెలంగాణలో హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణకు మాత్రమే చట్టబద్ధమైన గుర్తింపు ఉందని స్పష్టం చేశారు.

# అక్రమ అరెస్టులతో గొంతు నొక్కలేరు






**ప్రజాపక్షం/హాలియా:** అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మాజీ కౌన్సిలర్ వర్ర వెంకటరెడ్డి ఇల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభ జిల్లా కేంద్రంలో జరుగుతున్న దృశ్య ఎటువంటి అల్లర్లు జరగకుండా ఉండే ఉద్దేశంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులను ఆదివారం తెల్లవారుజాము నుంచే పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. అరెస్ట్ అయిన వారిలో వడ్డే సతీష్ రెడ్డి, సైదాచారి, మురళి,పిల్లి వెంకట్, లకుమాల లింగయ్య, ఆకారపు నరేష్, అనుముల సురేష్ ఉన్నారు.

**ప్రజాపక్షం/వేములపల్లి :** ప్రశ్నించే గొంతుకలను కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేస్తుందని వేములపల్లి సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనను అడ్డుకుంటుందన్న భయంతో ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి నాయకులు పెద్దమం వెంకన్న,చల్ల సీతారాం రెడ్డి,సిపిఎం నాయకులు రొండిశ్రీను,పాల్వాయి సైదులు పుట్ట సంపత్,బిఆర్ఎస్ నాయకులు పగడాల చందు తదితరులు ఉన్నారు.

**ప్రజాపక్షం/నకిరేకల్ :** అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పేర్కొన్నారు.ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లగొండ పర్యటన సందర్భంగా పోలీసులు సిపిఎం పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయం అన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట గౌడ్,పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు,నాయకులు సా కుంట్ల నరసింహ, ఒంటెపాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఆదివారం మండలంలోని బిఆర్ఎస్,బిఆర్ఎస్ వి నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్,బిఆర్ఎస్‌వి నాయకులు రాచకొండ వెంకన్న,సామ శ్రీనివాస్ రెడ్డి,పల్లె విజయ్, దైద పరమేశం, జిల్లా సంపత్, ఆరుట్ల శ్రవణ్, ధైద అఖిల్, యాతాకుల ప్రవీణ్, మండల సతీష్ ఉన్నారు.

# వధూవరులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/నేరేడుగొమ్ము;** నేరేడుగొమ్ము మండలం కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కేతావత్ దస్సు నాయక్ కుమారుడు రవికుమార్ ఝాన్సీల వివాహ రిసెప్షన్ ఆదివారం జరిగింది. ఈ రిసెప్షన్ కార్యక్రమానికి దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో నేరేడుగొమ్ము మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాంకునావత్ బిక్కునాయక్, కృష్ణయ్య, చందంపేట మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, కర్ణాకర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్రీడల్లో యువత గుర్తింపు సాధించాలి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** జాతీయస్థాయిలో యువత క్రీడల్లో గుర్తింపు తెచ్చుకోవాలని ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు.ఆదివారం పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో పట్టణంలో నిర్వహించిన ఎం పి ఎల్ ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు. క్రీడాకారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల వెంకన్న, నాయకులు చౌగోని శ్రీనివాస్, పన్నాల రాఘవరెడ్డి, రాచకొండ సునీల్,తడిసిన శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, మెరుగు నాగరాజు,రాచకొండ శ్రీధర్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు మహమ్మద్ మహిమ్ముద్‌కు సన్మానం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఉద్యమకారులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు పేర్కొన్నారు. మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త, తెలంగాణ ఉద్యమకారుడు మహమ్మద్ మహిముద్‌కు ఆదివారం గ్రామ వేదికగా ఘన సన్మాన మహోత్సవం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు మరియు గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ జర్నలిస్ట్ ఖాజా హమీదుద్దీన్ మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో మహమ్మద్ మహిముద్ పోషించిన పాత్ర అత్యంత ఎనలేనిదని కొనియాడారు. అనంతరం గ్రామానికి చెందిన వివిధ సంఘాల నాయకులు, ఫోరం ప్రతినిధులు మహమ్మద్ మహిముద్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం గ్రామ సర్పంచ్ పిసికే.ప్రసాద్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రముఖ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, క్రాంతి, దశరథ నాయక్, నాగభూషణం పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు మిడతపల్లి శేఖర్, సైదులు పాల్గొన్నారు.

# పివి నరసింహారావుకు నివాళులు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** దివంగత భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన గల వారి విగ్రహానికి నల్లగొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అ య న మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలు ప్రవేశపెట్టి భారత అభివృద్ధి దిశను మార్చి న మహా నాయకుడని పివి కాంగ్రెస్ పార్టీకి చెందిన వారైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ వారిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,సింగం రామ్మోహన్,రావుల శ్రీనివాసరెడ్డి,నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు,మారగోని భవాని గణేష్,పెరిక యాదయ్య, పేర్ల మల్లీశ్వరి అశోక్ ఉన్నారు.

